నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం జులై 06, 2024 www.navatelangana.com

పాఠశాలను పరిశీలించిన కలెక్టర్


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-మాచారెడ్డి(కామారెడ్డి)

జిల్లా కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్ మాచారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శుక్రవారం పరిశీలించారు. పనులను తొందరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. చుక్కాపూర్ గ్రామంలోని ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ కార్యకర్తలను ఆదేశించారు. డ్రైనేజ్ పనులను పనులుపూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం చుక్కాపూర్ శివారులోని ఫారెస్ట్ ఏరియాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డివిజనల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ, ఎంపీవో, పంచాయతీరాజ్ ఏఈ ఆదిత్య, ఏపీఓ, ఏపీఎం, మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పాల్గొన్నారు.

మెగా డీఎస్సీని వెంటనే ప్రకటించాలి : ధన్‌పాల్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ ని వెంటనే ప్రకటించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు అండగా తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టాడి చేపట్టిన బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారికి ఎమ్మెల్యే అండగా నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రధాన డిమాండ్లతో నిరసన చేపట్టామన్నారు.

బదిలీల్లో, ప్రమోషన్‌లలో
తీరని అన్యాయం



ఎస్‌జీటీల ఆవేదన

- ఎమ్మెల్సీ పదవికి ఆశపడి.. ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకోవడం లేదని అధికార పార్టీ సంఘంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎస్‌జీటీలు
- ప్రభుత్వానికి అంటకాగితే.. ఆర్టీసీ సంఘం పరిస్థితే వస్తుందని ఆవేదన

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఇటీవల జరిగిన ప్రమోషన్‌లలో, బదిలీల్లో తమకు తీరని అన్యాయం జరిగిందని ఎస్జీటీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి అనుబంధంగా పని చేసే ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ పదవీ కోసం కక్కుర్తి పడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. అధికారంలో వచ్చే ప్రతి ప్రభుత్వానికి అంటకాగితే.. ఆర్టీసీ కార్మిక సంఘానికి పట్టిన గతే సదరు సంఘానికి పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేల మంది ఎస్జీటీ(సెకండరీ గ్రేడ్ టీచర్స్) ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే తమకు ప్రమోషన్‌లు కల్పించడంలో తీవ్ర అన్యాయం జరిగిందని వాపోతున్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన భాషా పండితులకు సైతం ప్రమోషన్ కల్పించారని, వారికి గ్రేడ్ - 1 స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ కల్పించారని, కానీ 20 సంవత్సరాల నుంచి పని చేసిన ఎస్ జి టి లకు మాత్రం ప్రమోషన్లలో తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్జీటీలలో కూడా మెథడాలజీ ఇంగ్లీష్ ఉన్నవారు ఉన్నారని, అలాగే బిఎడ్‌లో మెథడాలజీ తెలుగు ఎం.ఏ చదివిన ఉన్నవారు సైతం ఉన్నట్టు ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. కూడా భాషా పండితులలో ప్రమోషన్ రావాల్సి ఉంది అని కోర్టు ఉత్తర్వులు అని అంటారు మరి అలా అయితే డిగ్రీ బీఎడ్ ఉన్నవారికి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే ఇవ్వాలని, గత కొన్ని సంవత్సరాల నుంచి ఎస్‌జిటి పోస్టులు ఎందుకు అని ఆవేదనతో ఉపాధ్యాయ సంఘాలకు ఎంత విన్నవించుకున్నా మొరపెట్టుకున్న వారు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడుతున్నారు.

ఒకవేళ నిబంధన ప్రకారం అనుకుంటే ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పదివేల పోస్టులు ఎప్పటినుంచో రావాల్సి ఉంది. కాని దానిని ఇంతవరకు వెలికి తీయలేదు. కనీసం గత ప్రభుత్వంలో ఎండాకాలంలో అందరూ ఉపాధ్యాయులు కూడా పిల్లలు సంబంధించిన విధులు నిర్వహించారు. దానికి సంబంధించిన ఎర్నింగ్ లీవ్స్ గురించి కూడా ఉపాధ్యాయ సంఘం పట్టించుకోలేదని వాపోతున్నారు. అలాగే ఈమధ్య జరిగిన ఎస్‌జిటిల బదిలీలలో శనివారం రాత్రికి ఉత్తర్వులు జారీ చేసి ఆదివారం రాత్రి వరకు అవన్నీ ఆప్షన్స్ పెట్టాలంటే ఒకటే ఆదివారం రోజులో ఎలా వేయి స్కూళ్లకు ఆప్షన్ పెట్టుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రోజు అది ఆరోజు ఆదివారం కావడంతో ఇంటర్నెట్ సెంటర్‌లన్నీ మూసివేసి ఉన్నాయి. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా కనీసం ఒక రెండు రోజులైనా సమయం ఇవ్వాల్సింది. దీనికోసం ఏ ఉపాధ్యాయ సంఘం కూడా స్పందించలేదని విమర్శిస్తున్నారు.

ఆఘ మేఘాల మీద బదిలీల ప్రక్రియ జరిగి చివరకు ఇప్పటికీ కొందరు అభ్యర్థులు ఇంకా రిలీవ్ కాలేకపోవడం కొందరు అభ్యర్థులు కొత్త స్కూల్లో జాయిన్ కాలేకపోయినట్టు పేర్కొంటున్నారు. కొందరు ఉపాధ్యాయులకు ఆప్షన్ల ఎంపికలు ఒకటే రోజు సమయం వలన సాంకేతిక కారణాల ఎంతో అన్యాయం జరిగింది. అయినా ఇప్పటికీ ఉపాధ్యాయ సంఘం స్పందించలేదు. కొందరు మండల స్థాయి జిల్లా స్థాయి నాయకులకు పోరాటం చేయాలని ఉన్నా కూడా రాష్ట్రస్థాయి అధినాయకత్వాన్ని ఎదిరించలేక అలాగే ఉండిపోతున్నారు ఉపాధ్యాయ సంఘం మండల స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు పనిచేసేది కేవలం ఎస్ జి టి లకు పదవ తరగతి పరీక్షల డ్యూటీలు వేయించడం పేపర్ కరెక్షన్ లో డ్యూటీలు వేయించడం వారిని తీసి వీరి పేర్లు వేయడం లేదా వారికి అనుకూలం ఉన్న వారి పేర్లు వెయడం తప్ప ఈ సంఘాలు దేనికి పనికి రావని వాపోతున్నారు.

రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘం నాయకులు ఏ ప్రభుత్వం వచ్చినా వారికి తొత్తులుగా మారి ఎమ్మెల్సీ లేదా ఏదో ఒక పదవి ఆశించి ఉపాధ్యాయ సంఘ సమస్యలను నిర్వీర్యం చేస్తున్నారని, ఇలా చేస్తే భవిష్యత్తులో ఆర్టీసీ కార్మిక సంఘాలకు జరిగినట్టే పడుతుందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పదవుల కోసం ఎస్‌జీటీలను వాడుకొని, తొక్కి అందలం ఎక్కి తమను బలిపశువులను చేయొద్దని వేడుకుంటున్నారు.

కోర్టు ఉత్తర్వులు బూచీగా చూపడం సరికాదు
టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్యానంద్



ఎస్‌టీజీలలో కూడా అర్హత ఉన్న అభ్యర్థులకు భాషా పండితులలో కచ్చితంగా ప్రమోషన్ ఇవ్వాల్సిందే. కోర్టు ఉత్తర్వుల బూచీ చూపడం అన్యాయం. అలాగైతే బీఈడీ చేసిన వారికి ఎస్జిటి పోస్టులు ఇవ్వద్దు అని కోర్టు ఉత్తర్వు కూడా ఉంది. కానీ డీఎస్సీ కొత్త నియామకాలలో ఎందుకు వారికి ఎస్‌జిటి పోస్టులు ఇస్తున్నారు..? ఎస్‌జీటీల తరఫున పోరాడిన సంఘం టీఎస్ యూటీఎఫ్. బదిలీల విషయంలో ఒక రోజే సమయం కల్పించడంపై సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ బుర్ర వెంకటేశంతో మాట్లాడాం. ఈ మధ్యన పదవిలో రావడం వలన వారు సమయం మాకు ఏడో తారీఖు ఇచ్చారు. వారితో చర్చించిన తర్వాత సాంకేతిక కారణం వల్ల వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మేము ప్రయత్నం చేస్తాం లేదంటే కార్య చరణ ప్రకటిస్తాం. అలాగే ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ఎన్నికల కమిషన్‌కు రిప్రజెంట్ చేశాము. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వచ్చే అవకాశం కూడా ఉంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఉపాధ్యాయుల తరఫున పోరాడితే టీఎస్ యూటీఎఫ్ మాత్రమే.

ఎస్జీటీలను రాష్ట్ర నాయకత్వం విస్మరించింది
పీఆర్‌టీయూ రూరల్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి



ప్రమోషన్‌లలో, బదిలీలల్లో ఎస్జీటీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమే. పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకత్వం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఎమ్మెల్సీ పదవికి ఆశపడుతున్నారు. ఎస్‌జిటి అభ్యర్థులకు ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటు హక్కు లేదు. కావున ఎస్‌జిటిలను పట్టించుకోకుండా కరివేపాకులాగ వాడుకొని వదిలేస్తున్నారు. భాషా పండితులలో కూడా అర్హత ఉన్న అభ్యర్థులకు ప్రమోషన్ ఇవ్వాల్సి ఉండే కానీ ఇవ్వలేదు. ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్మాస్టర్ ప్రమోషన్లలో కూడా ఏవో కుంటి సాకులు చెప్పి ఎస్ జి టి లకు ఇవ్వకుండా ఆపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 65,000 మంది ఎస్జీటీలు ఉండగా.. వారి నుంచి మెంబర్‌షిప్ రూపంలోనే రాష్ట్ర నాయకత్వానికి సుమారు రూ.80 లక్షలు అందుతున్నాయి. మేము రాష్ట్ర నాయకత్వానికి కట్టుబడి పనిచేయడం వలన కొన్ని సమస్యల పై పోరాడలేక పోతున్నాం.

బొగ్గు గనుల వేలాన్ని ఆపాలి

- నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి
- వామపక్షాల డిమాండ్.. ధర్నా


ధర్నా చౌక్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని వామపక్ష నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో శుక్రవారం వామపక్ష పార్టీలు సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎం- ఎల్ న్యూడెమోక్రసీ), సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తు, ప్రయివేటీకరణ చేస్తూ వేలాదిమంది కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతు న్నారని ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష పత్రం లీక్ చేసి 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ ఏజెన్సీ చెలగాటమాడుతుందని ,నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఏను రద్దు చేయాలని, రాష్ట్రాల పరిధిలో నీట్ పరీక్ష నిర్వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ నగర కార్యదర్శి సుధాకర్, వామపక్షాల నాయకులు ఒమయ్య ,శివకుమార్ , నూర్జహాన్ , పెద్ది వెంకట్ రాములు, సర్పలింగం , ముత్తన్న , రాజేశ్వర్, కృష్ణ గౌడ్,సాయిరెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ప్రత్యేకాధికారిగా కలెక్టర్

- ఇరు జిల్లాల్లో బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న నిజామాబాద్, కామారెడ్డి కలెక్టర్‌లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి

జిల్లా పరిషత్‌ల పదవీ కాలం ముగిసినందున ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు కలెక్టర్‌లు ప్రత్యేకాధికారులుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు కలెక్టర్ శుక్రవారం జిల్లా పరిషత్‌కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో ఉష, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఇతర అధికారులు కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బాధ్యతలు స్వీకరించారు.

దళిత మహిళపై దాడి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్


ఫిర్యాదు చేస్తున్న నాయకులు, బాధితురాలు

నవతెలంగాణ-గాంధారి

దళిత మహిళను దూషించి దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపించాలని సీపీఐ(ఎం) జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గాంధారి మండలంలోని మాతూ సంఘం గ్రామంలో సర్వేనెంబర్ 119లో సంగవ్వ అనే దళిత మహిళ ప్రభుత్వ భూమిలో విత్తనాలు వేస్తుండగా రాజేందర్ రావు అనే వ్యక్తి అక్కడికి చేరుకొని ఈ భూమి నాదని నీకు ఎటువంటి హక్కు లేదని దళిత మహిళ సంగవ్వను గుంజి కొట్టినట్టు విమర్శించారు. కులం పేరుతో దూషించి బూతు పదాలతో దూషిస్తూ నీకెక్కడి నుంచి ఇక్కడ భూమి వచ్చిందటూ కొట్టినట్టు బాధిత మహిళ వాపోయింది. పోలీస్‌స్టేషన్‌లో, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మోతి రామ్‌నాయక్ మాట్లాడుతూ దళిత మహిళకు న్యాయం ఊరుకోబోమని స్పష్టం చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు మధు, రాములు, స్వప్న, సాయిలు, ఏమి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులకు బెదరం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్
- నిరుద్యోగులకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

నవతెలంగాణ-జుక్కల్



ఉద్యమాలను అణిచివేసేందుకు ప్రభుత్వం పోలీసులను వినియోగించు కుంటూ ముందస్తు అరెస్టులు చేయిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కూమార్ విమర్శించారు. ముందస్తు అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్‌ను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి జుక్కల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్‌లో తలపెట్టిన నిరసనతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి ఎలాంటి సంబంధం లేదని అయినా ప్రభుత్వం తమను దోషులుగా చూస్తు ముందస్తు అరెస్ట్ చేయించిందని విమర్శించారు. దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.

నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, గ్రూప్ 2,3, కాళీ పోస్టులను ఖాళీల ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే నిరుద్యోగులు అడుగుతున్నారని, ఉత్తుత్తి మాటలు చెబుతూ కాలయపన చేయడం సరికాదని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు జాబ్‌క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో
రూ.1000 కోట్లు కేటాయించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్


మాట్లాడుతున్న మూడ్ శోభన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎం గంగాదరప్ప అధ్యక్షతన పెండింగ్ ప్రాజెక్టులు- జిల్లా సమగ్రాభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ముఖ్య అతిథిగా శోభన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ జిల్లా వ్యవసాయ రంగానికి, సాగునీటి రంగానికి ఏమాత్రం సరిపోయేదిగా లేదని అన్నారు. వ్యవసాయానికి సాగునీళ్ళు కల్పించడం ద్వారా అధిక ఉత్పత్తి సాధించవచ్చని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీతకు నిధులు కేటాయించకపోవడంతో ప్రాజెక్టులో పూడిక పేరుకపోయి సామర్థ్యం తగ్గుతూ వస్తోందని అన్నారు. పోచారం ప్రాజెక్టు ఎత్తు పెంచి, ఆయకట్టు రైతులకు మరింత సాగునీరు అందించాలని అన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల ఆధునికీకరణకు సరైన నిధులు కేటాయించకపోవడంతో మరమ్మతులకు నోచుకోవడం లేదు. బాన్సువాడ నియోజక వర్గంలోని మంజీరా నదిపై పలు చెక్‌డ్యాంల నిర్మాణాలు ప్రారంభించాలి. ఈ బడ్జెట్‌లోనైన సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి. నాగమడుగు ఎత్తిపోతల పనులను పూర్తి చేయాలి. రామడుగు లెఫ్ట్ కెనాల్ లీకేజ్ వలన చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదు. భారీ వర్షాలకు బుంగలు పడ్డాయి. తాత్కాలిక మరమ్మతులు తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదు. కాల్వలు, తూములకు మరమ్మతులు చేయాలని, చివరి ఆయకట్టుకు సైతం నీళ్లు అందేలా చూడాలి. ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం దృష్టి సారించాలి. కామారెడ్డి జిల్లాలో నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాల లాంటి సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ చాలా ప్రాంతాలకు సాగు, తాగునీరు అందడం లేదు. సాగునీటి ప్రాజెక్టులకు అర కొర నిధులు కేటాయించడం, నిధుల లేమీతో సంవత్స రాల తరబడి ప్రాజెక్టు ల పనులు పూర్తికావడం లేదు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని బీడు భూములకు సాగునీటిని అందిం చేందుకు గత 15ఏళ్ల నుంచి చేపడుతున్న కాళేశ్వరం 22వ ప్యాకేజీ పను లకు నిధుల లేక ముందుకు కదలడం లేదు. జుక్కల్ నియోజక వర్గంలో నాలుగు మండలాల పరిధి లోని 50 గ్రామాల్లో 30వేల ఎకరాలకు సాగు నీరు అందిం చేందుకు ప్రభుత్వం మంజీరా నదిపై నాగమడుగు ఎత్తిపోతల పథకానికి పూర్తి స్థాయి నిధులను కేటాయించి పనులను పూర్తి చేయాలి.

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. నిజాంసాగర్ పూడిక తీయాలని అన్నారు. రామడుగు లెఫ్ట్ కెనాల్ లికేజికి మరమ్మత్తు చేయాలని కోరారు. జిల్లా ప్రాజెక్టులకు రూ. 1000 కోట్లు ఈ బడ్జెట్ సమావేశంలో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాధవత్ దేవేందర్ సింగ్, జిల్లా కమిటీ సభ్యులు గట్టు లక్ష్మి, గిర్దా ఎల్లయ్య, పి. మురళీ కృష్ణ, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు టెలికాం కంపెనీల లాభాలకు
బీఎస్ఎన్ఎల్ తాకట్టు

- అందుకే 4జీ, 5జీ సేవలు కల్పించకుండా అడ్డంకులు
- జియో, ఎయిర్టెల్ టారిఫ్ పెంపుదలతో సామాన్యులకు భారం
- బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ



మాట్లాడుతున్న ఈవీఎల్ నారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

టెలికాం రంగంలో బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థ ప్రవేశించిన తర్వాతనే టెలీ కమ్యూనికేషన్ ధరలు ప్రజలందరికి అందుబాటులోకి వచ్చాయని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈవీఎల్ నారాయణ తెలిపారు. గతంలో బిఎస్ఎన్ఎల్ నుండి పోటీకారణంగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ టారిఫ్ లను పెంచకుండా తక్కువ ధరలకే ఇవ్వవలసి వచ్చిందన్నారు. కానీ ప్రస్తుత పాలకులు ప్రయివేటు టెలికాం కంపెనీలకు లాభాలు వచ్చేందుకు బీఎస్ఎన్ఎ ల్‌ను నిర్వీర్యం చేస్తున్నారని, అందకే 8 ఏండ్లుగా బీఎస్ఎన్ఎల్‌కు 4జీ, 5జీ సేవలు కల్పించడం లేదని మండిపడ్డారు. రిలయన్స్ జియో, ఎయిర్టెల్ కంపెనీలు తమ టారిఫ్ పెంపుదలతో సామాన్య ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని నాందేవ్‌వాడలో గల మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 'రిలయన్స్ జియో తన టారిఫ్‌ను 12 శాతం నుండి 25 శాతానికి పెంచగా, ఎయిర్టెల్ తన టారిఫ్ మే 11 శాతం నుండి 21 శాతానికి పెంచింది. మీడియా నివేదికల ప్రకారం, ఈ టారిఫ్ పంపుల ద్వారా, ఈ కంపెనీల మేనేజ్మెంట్స్ రూ.20,000 కోట్ల అదనంగా లాభం పొందుతాయి. బీఎల్ఎస్ఎల్‌ను నిర్వీర్యం చేసేందుకు 2019లో 80,000 మంది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను వీఆర్ఎస్ పేరు మీద తొలగించినట్టు తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు అయిన జియో/ఎయిర్టెల్ సంస్థలు అధిక టారిఫ్ బారి నుండి ఈ దేశ ప్రజలను కాపాడడానికి బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వరంగ సంస్థకి 4జి/5జిసర్వీసులను తక్షణమే కలిపించాలని డిమాండ్ చేస్తున్నా'మన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సాయిలు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సాయన్న, మధుస్థుధన్, సుభాష్, బాబన్న, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం
లక్ష్య సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వనమహోత్సవ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వనమహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత 2024 సీజన్ లో ఆయా శాఖల వారీగా వనమహోత్సవంలో భాగంగా నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను గుర్తు చేస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున విరివిగా మొక్కలు నాటాలని, దీనిని ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం అనువైన స్థలాలను గుర్తిస్తూ, మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏకకాలంలో ఈ పనులు జరగాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలతో పాటు, చెరువులు, కాలువ కట్టలపైనా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- దుబ్బాకలో ప్రారంభించిన ఏసీపీ

నవతెలంగాణ-ధర్పల్లి


మాట్లాడుతున్న ఏసీపీ

మండలంలోని దుబ్బాక గ్రామస్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏర్పాటు హర్షించదగ్గ విషయమని, ఇలాంటి మంచి పనులు చేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారము, ఆయన మండలంలోని దుబ్బాక గ్రామస్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. గ్రామస్తులు అందరు కలిసి వీడీసీ ఆధ్వర్యంలో స్వచ్చందంగా మూడు లక్షల 10వేలు డబ్బులను పోగు చేసి గ్రామములోని ప్రధాన కూడళ్ళలో కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే గ్రామములో మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామములో ఇచ్చినా సంఘటన జరిగిన అది క్షణాల్లో మైక్ ద్వారా గ్రామస్థులందరికి చేరవిధంగా ఏర్పాటు చేయడం తనకు బాగా నచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి సిఐ భిక్షపతి, దర్పల్లి ఎస్ఐ విక్రమ్, సిరికొండ ఎస్ఐ రమేష్, అడ్వకేట్ ఆశనారాయణ, మాజీ ఎంపిటిసి పెండ గంగాధర్, వీడిసి అధ్యక్షుడు కోటి శేఖర్ రెడ్డి, కోశాధికారి అరుణ్, కార్యదర్శి వడ్ల మురళి, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శనివారం | జులై 06, 2024 | www.navatelangana.com

పుట్టినరోజు వేడుకలు


మాట్లాడుతున్న ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని దివ్యాంగుల విద్యార్థుల పునరావాస కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులను అందజేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలల్లో కూడా విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పెన్నుల్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పునరావాస కేంద్ర నిర్వాహకులు స్వామి, శ్రీరామ్, టీచర్లు, శ్రీనివాస్ బైరి సదానందం, దివ్యాంగ విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

విద్యార్థిని సన్మానించిన మాదిగ సంఘం సభ్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన ఓ విద్యార్థికి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిన సందర్భంగా విద్యార్థిని శాలువాతో సన్మానించినట్లు ప్రసాద్ తెలిపారు. పదవ తరగతిలో 10 జీపీఏ వచ్చి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్ రావడం చాలా సంతోషకరంగా ఉందని సంఘ సభ్యులు అందరూ తెలిపారు. కార్యక్రమంలో మాదిగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని సన్మానించిన సంఘ సభ్యులు

కార్తికేయ చారికి సన్మానం


విద్యార్థిని సన్మానించిన సంఘ సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 పదోతరగతి చదువుతూ ట్రిపుల్ ఐటికి ఎంపికైన కార్తికేయ చారిని శుక్రవారం విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘ భవనంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ.. బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన కార్తికేయ చారి రానున్న రోజుల్లో ఉత్తమ విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్తికేయ చారితోపాటు పాఠశాల నుంచి ఎంపికైన మిగితా విద్యార్థులకు సైతం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు కస్తూరి రాజేశ్వర్, గంగాధర్, మహేష్ చారి, శ్రీనివాస్, రాజరత్నం, చారి తదితరులు పాల్గొన్నారు.

బిబిసి పాఠశాలలో దంత వైద్య శిబిరం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

లయన్ సహారా ఆధ్వర్యంలో మేఘన డెంటల్ కళాశాల వారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం శుక్రవారం నగరంలోని బీబీసీ హై స్కూల్ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ లయన్ ఉదయ సూర్య భగవాన్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు శరీరంలోని అన్ని భాగాలను శుభ్రపరచుకోవాలని అన్నారు. దంతాలను మరి ముఖ్యమైనవని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ.. చిన్న వయసులో గల విద్యార్థులు దంతాలపై వచ్చే రోగాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లుప్తంగా వివరించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ నరసింహారావు, కార్యదర్శి లయన్ ధనుంజయ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, డాక్టర్ శ్రావ్య బృందం పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని, ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని టిఎస్‌విఎస్ బీసీ విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ బట్టు రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. స్కూల్‌లో పాఠ్య పుస్తకాలు అమ్మరాదనీ జిల్లా విద్య శాఖ అధికారి హెచ్చరించిన కూడా నియమాన్ని ఉల్లంగించి పాఠ్యపుస్తకాలు అమ్ముకుంటున్నారని తెలిపారు. మండల కేంద్రంలోగల కృష్ణవేణి స్కూల్ కమర్శియల్ కాంప్లెక్స్‌లో నడుస్తున్న స్కూల్ పక్కనే బుక్స్ అమ్ముతున్నారని అన్నారు. కిసాన్ నగర్‌లోని సెయింట్ ఈఎస్ స్కూల్ కి ఎల్కేజీ యూకేజీ తరగతులకు అనుమతులు లేకున్నా కూడా ఇష్టారాజ్యాంగ నడుస్తున్నాయని తెలిపారు. మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ద్యాగ శేఖర్, నాయకులు బబ్లు యశ్వంత్, హర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

చిరకాలం గుర్తుండి పోయే ఉపాధ్యాయుడు సాయన్న

- నడిమితండావాసులు, టీఎస్‌యూటీఎఫ్


సన్మానిస్తున్న పలువురు నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

చిరకాలం గుర్తుండిపోయే ఉపాధ్యాయుడు ఒడ్డికింది సాయన్న అని నడిమి తండా వాసులు అన్నారు. మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని నడిమి తండా యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు సాయన్న 13 సంవత్సరాలు విధులు నిర్వహించారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా నడ్మితండా వాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. సన్మానసభ ఏర్పాటు చేశారు. ఆయనపై పూలవర్షం కురిపించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ. రమేష్, నడిమి తండావాసులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో చదువు చెప్పేవారన్నారు. ఓపికతో.. సహనంతో పిల్లలతో ప్రవర్తించేవారని తెలిపారు. కార్యక్రమంలో డీటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, టీఎస్‌పీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యాయులు నగేష్, పోషన్న, రాజన్న, సంతోష్, చౌహాన్ మోహన్ నాయక్ (తాజా మాజీ సర్పంచ్), పిర్య నాయక్, మొజ్యా నాయక్, లక్ష్మణ్, తిరుపతి, సురేష్, సూరి, అంబర్ తండా పెద్ద మనుషులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-నవీపేట్


మాట్లాడుతున్న వైద్యులు వెంకటేశ్వర రావు

మండలం లోని మోకన్‌పల్లి కస్తూర్బా పాఠశాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వర్షాకాల ంలో వచ్చే సీజనల్ వ్యాధులు, దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మొక్కలునాటడం ఉద్యమంగా చేపట్టాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, అటవీశాఖ అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ

మొక్కలునాటే కార్యక్రమం ఉద్యమంగా చేపట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సారంగాపూర్, ఇందూర్ అర్బన్ పార్క్‌లో జిల్లా అటవీశాఖ అధికారులు నిర్వహించిన 75వ వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై జిల్లా అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు అని అన్నారు. పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని తెలిపారు. ఔషధ గుణం ఉన్న అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళమని, కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళవలసిన పరిస్థితి ఉందని అన్నారు. 2018 ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషధ మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ పేరు మీద మొక్క నాటాలని పిలుపునిచ్చారని అన్నారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ముఖ్యం అని అన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని అన్నారు. ఈ 75వ వన మహోత్సవం సందర్భంగా ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షణను ఒక ఉద్యమంలా చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ వికాస్ మీనా , డిఎఫ్ఓ సుధాకర్ , ఎఫ్ఆర్ఓ పద్మారావు , ఎఫ్ఆర్ఓ రాధిక , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, హరీష్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ : భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పక్షోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ.. కేంద్ర పార్టీ పిలుపు మేరకు పదిహేను రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలందరు అమ్మ పేరుమీద ఒక మొక్క నాటాలని పిలుపునివ్వగా శుక్ర వారం మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. బిజెపి కార్యకర్తలు, నాయకులు ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని పని చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపఅధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వనమహోత్సవం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని రెండు గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి బ్రహ్మానందం మొక్కలు నాటారు. మండలంలోని జక్రాన్ పల్లి బ్రాహ్మణపల్లి గ్రామాలకు ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న బ్రహ్మానందం వనమాహెూత్సవ కార్యక్రమంలో నర్సరీ వద్ద మొక్కను నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.


మొక్కను నాటుతున్న ప్రత్యేక అధికారి బ్రహ్మానందం

తొర్లికొండలో వన మహోత్సవం

మండలంలోని తొర్లికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయుడు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ హాజరై మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంఈఓ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ , గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: 75వ వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఇందల్ వాయి మండలంలోని లోలం గ్రామంలో 1000 ఈత మొక్కలను నాటారు. భీమ్ గల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.వేణు మాధవరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సువార్త సిబ్బందితో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ ఫయాజ్, కానిస్టేబుల్స్ మహేష్, జగదీష్, గ్రామస్తులు, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంనగర్ కాలనీలో చోరీ

నవతెలంగాణ కంఠేశ్వర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలోగల సీతారాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు తన కూతురు అమెరికాలో ఉండడంతో భార్యతో కలిసి అక్కడికి వెళ్లారు. అయితే ఇంటికి తాళం ఉండడంతో దొంగలు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లోకి చొరబడి బీరువా తెరిచి దుస్తులను చిందరవందరగా చేశారు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఉపాధి, శిక్షణ, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ కాబడిన ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ టామ్ కామ్, ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ కింద జర్మనిలో పనిచేసేందుకు అర్హత కలిగిన నర్సుల ఇంటర్వ్యూ నిర్వహిస్తారని నిజామాబాద్ జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ ద్వారా శిక్షణ తీసుకోబడిన 2 బ్యాచ్‌ల నర్సింగ్ అభ్యర్థులు 31 మంది ఇప్పటికే జపాన్‌లోని ప్రసిద్ధ ఆసుపత్రులలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. 3వ బ్యాచ్ నర్సింగ్ అభ్యర్థులు టామ్ కామ్ ద్వారా శిక్షణ తీసుకుంటున్నారని, తదుపరి బ్యాచ్‌ల అభ్యర్థుల ఎంపిక కోసం టామ్ కామ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోందని తెలిపారు. జీఎన్ఎం, ఏఎన్ఎం నిర్వహణ, అభ్యర్థులు 21-27 సంవత్సరాల వయస్సు గల నమోదిత కళాశాలల నుండి ఈ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముందస్తు పని అనుభవం అవసరం లేదని, స్థానం పొందిన అభ్యర్థులు నెలకు 1.50 నుండి 1.80 లక్షల వరకు సంపాదించవచ్చని తెలిపారు. సమాచారం కోసం, 8830438, 8919047600, 7032379066, 8499990304 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. జూలై 9 నుండి 17 వరకు 2వ అంతస్తు హెూటల్ ది ప్లాజాలో బేగంపేటలో వాక్ ఇన్ ఉందని తెలిపారు.

జీపీ కార్మికుల వేతన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్


ధర్నా నిర్వహిస్తున్న పంచాయతీ వర్కర్స్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ప్రగ శీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్షులు ఎం.వెంకన్న మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతినెల 5 లోపు వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరి హారం అందించాలని, గ్రామపంచాయతీ కార్మికులను, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని తెలిపారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు మురళి, సాయిరెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు సాయిలు, రాజేందర్, సుశీల, రమేష్, సాయిలు, లక్ష్మి పోసాని, చిన్నయ్య, దేవన్న, గంగాధర్, పాల్గొన్నారు.

షాపింగ్ మాల్స్, హెూటళ్లలో తనిఖీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్, హెూటళ్లలో నగర పాలక సంస్థ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య, రెవెన్యూ విభాగాల అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. పలు చోట్ల వ్యాపార సంస్థల్లో కొలతలు నిర్వహించి పన్ను చెల్లింపుల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ట్రేడ్ లైసెన్స్, యూజర్ ఛార్జీల చెల్లింపుపై ఆరాతీశారు. పలు హెూటళ్లలో కిచెన్స్ పరిశుభ్రంగా లేకపోగా వాటికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు ఇందుకు సహకరించాలని కోరారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎంహెచ్ వో సాజిద్ అలీ, రెవెన్యూ అధికారి నరేందర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో ఫ్రైడే.. డ్రై డే


నిలువున్న నీటిని తొలగిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పలు కాలనీలలో ఫ్రైడే డ్రైడేను ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని శాస్త్రి నగర్, అశోక్ నగర్, రాంనగర్, కమల నెహ్రూ కాలనీ, జమ్మంజెట్టి ఏరియాలోని ఫ్రైడే, డ్రైడే నిర్వహించారు. ప్రతి ఒక్కరు వర్షాకాలంలో కూలర్లు, పాత టైర్లు, పాత బకెట్లు, కొబ్బరి చిప్పలు, కుండీలు, ఇతర పాడైపోయిన వస్తువులలో ఉండే నీటి నిల్వలను తొలగించాలని సూచించారు. నీటి నిల్వలు ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెంది మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. కాబట్టి ప్రజలందరూ వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించి రాబోవు సీజన్ గురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సిహెచ్ఓ కృష్ణమూర్తి, సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, సూపర్వైజర్ శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్ బట్టు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలోని పెర్కిట్ ఆరవ వార్డులో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించినట్టు స్థానిక కౌన్సిలర్ పొద్దుటూరి మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇంటింటికి వెళ్లి నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పిస్తూ, సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మేఘన, రాజు, ఆశా వర్కర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సుధాకర్‌కు సన్మానం


ఎంపీటీసీని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ఎంపీటీసీ-2 ఓపెన్ కేటగిరీలో పోటీచేసి గెలుపొంది తన 5 ఏళ్ల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్‌ను మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజల మన్నాలు పొంది నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించారని పేర్కొంటూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ మాట్లాడుతూ.. ఎంపీటీసీగా తన 5 సంవత్సరాల పదవికాలంలో నిజాయితీగా ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో అహర్నిశలు పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన యువ నాయకుడు మైలారం సుధాకర్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొంది, ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య, మాజీ సర్పంచ్ బక్కురి గోపి, ఉప సర్పంచ్ పాలేపు చిన్న గంగారాం, అంబేద్కర్ యువజన సంఘాల క్రియాశీల కార్యవర్గ సభ్యులు మేకల శ్రీకాంత్, కిరణ్, రాజేశ్వర్, నరేందర్, గంగాధర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్క నాటాలి

నవతెలంగాణ-మాక్లూర్

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్క నాటలనీ బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మండలంలోని మాదాపూర్ పార్టీ కార్యాలయం వద్ద " ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలను శుక్రవారం నాటారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. నాటిన మొక్క మానవ మనుగడకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వినోద్, నరేష్ గౌడ్, సంతోష్, రాజు, భోజన్న , చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్ ఐటీలో సీటు పొందిన విద్యార్థికి సన్మానం


విద్యార్థికి సన్మానించిన మసీదు కమిటీ సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాసర ట్రిబుల్ ఐటీలో సీటు పొందిన మండల కేంద్రానికి చెందిన ఎండి ఫైజల్‌ను స్థానిక మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన ఫైజల్ 10 జిపిఏ సాధించాడు. రెండు రోజుల క్రితం ప్రకటించిన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఫైజల్ సీటు పొందాడు. ఈ నేపథ్యంలో స్థానిక ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మసీదులో ప్రార్థనల అనంతరం ఫైజల్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తద్వారా కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు అహ్మద్ హుస్సేన్, యాకూబ్, చోటే మియా, బిలాల్, జాకీర్, మొహమ్మద్, రెహాన్ అలామ్, తమీమ్, సల్లావుద్దీన్, సల్మాన్ ఖాన్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా గోదాం పరిశీలన


తనిఖీ నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మల్లూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ యూరియా గోదామును బిచ్కుంద డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ ప్రసన్న శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆధార్ కార్డు తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ఈపిఓఎస్ యంత్రం ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు విక్రయించాలని ఆమె సంఘం సిబ్బందికి తెలియజేశారు. యూరియా, ఇతర నిలువలు, నిలువ పట్టికలు, నిలువ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, సొసైటీ సీఈఓ కోటగిరి సాయిలు, సిబ్బంది ఈరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే పై ఒకేషనల్ విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న ఉపవైద్యాధికారి

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో శుక్రవారం ఒకేషనల్ విద్యార్థులకు ఉపవైద్యాధికారి డాక్టర్ విద్య ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలే విధానం, దాని నిర్మూలనను చేపట్టవలసిన చర్యలపై ఆమె వారికి వివరించారు. ప్రతి శుక్రవారం విధిగా ఫ్రైడే ఫ్రైడేలో భాగంగా ఇండ్ల పరిసరాలలో నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. పనికిరాని వస్తువులలో నీరు నిల్వ ఉండడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి

- ముస్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా చూడవలసిన బాధ్యత మున్సిపల్‌పై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. 37 వార్డులో శుక్రవారం దగ్గరుండి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్కే లాడ్జ్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వానాకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కామారెడ్డి పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆమె అన్నారు. 20 మంది లేబర్‌ను పెట్టి దగ్గరుండి మాస్ క్లీనింగ్ చేయించినట్టు తెలిపారు. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మాస్ క్లీనింగ్ కొరకు జోన్ 1, జోన్ 2 చేశామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, ఎస్సై పర్వేజ్, రవీందర్ జవాన్ తదితరులు పాల్గొన్నారు.


డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బోధన్ మండల ప్రత్యేక అధికారిగా తరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ


ప్రత్యేకాధికారికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ సాయిబాబా ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్ పిఓపిఆర్డి మధుకర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రిజిస్టర్లో సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

నవతెలంగాణ-రెంజల్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని కళ్యాపూర్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో కొత్త నీరు వచ్చే అవకాశం ఉన్నందున, విద్యార్థిని విద్యార్థులు తాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సమకూర్చిన నీటి తొట్టిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. కలుషితమైన నీటితో పచ్చ కామెర్లు, ఫైలేరియా, డెంగ్యూలాంటి వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి

- ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి నంద కుమారి


డంపింగ్ మోటర్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్ర సమీపంలో గల శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులతో పాటు సౌకర్యాలు కల్పించాలని ఎడపల్లి మండల ప్రత్యేక అధికారి కె.నందకుమారి అన్నారు. శుక్రవారం ఆమె మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా వైకుంఠధామంలో డంపింగ్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులుగా ఏర్పాటు చేసిన డంపింగ్ మోటర్లు పనిచేయడం లేదని మండల స్థాయి అధికారులు ఆమె దృష్టికి తెచ్చారు. ఎడపల్లిలోనే కాకుండా ఇతర మండలాల్లో కూడా డంపింగ్ మోటార్లు పనిచేయడం లేదని ఆమె దృష్టికి తెచ్చారు. సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడతానని, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆమె వెంట ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్, మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) రవి ప్రకాష్‌రెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

- పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- మండల ప్రత్యేకాధికారి రాజు

నవతెలంగాణ-లింగంపేట్

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మండల ప్రత్యేకాధికారి రాజు సూచించారు. శుక్రవారం మండలంలోని మోతే గ్రామంలోని అంగన్వాడీ ఉన్నత పాఠశాల డంపింగ్ యార్డ్‌లో నర్సరీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. బాలుర ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలని సూచించారు. పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం రావడంతో పిల్లలకు విషజ్వరాలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరుగుదొడ్లు, మూత్రశాలలను తాగునీటి కులాయిల వద్ద నీళ్లు నిలవకుండా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. నర్సరీలో వన మహోత్సవం కార్యక్రమానికి ఏ రకాల మొక్కలు సిద్ధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, డంపింగ్ యార్డ్‌లో సేంద్రియ ఎరువులు తయారు చేయాలన్నారు. డంపింగ్ యార్డ్‌ను ఉపయోగిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, తాజా మాజీ సర్పంచ్ ఏలేటి రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజు

మహమ్మదాబాద్ జీపీని సందర్శించిన ఎంపీడీవో


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారని జీపీ కార్యదర్శి జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయాలని, దోమల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామంలోని సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని జీపీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలోని ఎంపియూపీఎస్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో వండిన వంటకాలను రుచిచూసి విద్యార్థులతో మాట్లాడారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం జీపీ సెక్రెటరీతో కలిసి గ్రామంలోని ఉపాధిహామీ నర్సరీని సందర్శించారు. నర్సరీలోని పెంచుతున్న మొక్కలను పరిశీలించారు.

సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్‌ను కోరిన సమాచార హక్కు చట్టం ప్రతినిధులు

నవతెలంగాణ-కామారెడ్డి

సమాచార హక్కు చట్టం 2005ను పకడ్బందీగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డి.శ్రీనివాస్‌రెడ్డిని సహ చట్టం ప్రతినిధులు కోరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలోని చాలావరకు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల కేంద్రాలలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉన్నా కూడా వాటిపైన పాత అధికారుల పేర్లు అలాగే కనిపిస్తున్నాయని అన్నారు. దీనిపై వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వెంటనే బోర్డులు నిర్మించి ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయవలసిందిగా ఉత్తర్వులు క్రింది స్థాయి ఉద్యోగులకు జారీ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులను స్థానిక అదనపు కలెక్టర్ అభినందించారు. మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా సలహాదారులు ఈక శ్రీనివాస్, అన్వర్ గౌరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

దుస్తుల కటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో


దుస్తుల కటింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే దుస్తుల కటింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇబ్బందులు లేకుండా దుస్తుల కటింగ్ చేసి ఇవ్వాలని సూచించారు. అలాగే జంగంపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురికి కాలువలు శుభ్రంగా ఉండే విధంగా, గ్రామంలో దోమల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరునిల్వ లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి బాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే జిల్లా మిషన్ శక్తి మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో భారతీయ న్యాయ సంహిత చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ సమాజంలో అన్ని రంగాలలో ముందుండాలని డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ శిరీష, తులసి తెలియజేశారు. అనంతరం సఖి అడ్వకేట్ నవీన్ మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన కల్పించారు. సఖి సీఏ సాయవ్వ మాట్లాడుతూ.. డొమెస్టిక్ వైలెన్స్, ఉమెన్ హెల్ప్‌లైన్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భానుమతి, పాఠశాల సిబ్బంది, మహిళా సాధికార కేంద్ర సిబ్బంది శిరీష, శారద, తులసీ, సౌందర్య, సఖి సిబ్బంది సాయవ్వ, లాయర్ నవీన్, ప్రమీల పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఏడీఏ అపర్ణ

నవతెలంగాణ-భిక్కనూర్

రైతులకు విత్తనాలు, యూరియా కొరత లేకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ అపర్ణ జంగంపల్లి సొసైటీ కార్యదర్శి రమేష్‌కు సూచించారు. శుక్రవారం గ్రామంలో గల సొసైటీ కేంద్రాన్ని, గోదామును పరిశీలించారు. తలమడ్ల సమీపంలోని గ్రామ రైతులకు గ్రామంలో ఉన్న గోదాంలో యూరియా, విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

పంట పొలాలను పరిశీలించిన ఏవో రాధా..

మండలంలోని భాగిర్తిపల్లి, మల్లుపల్లి గ్రామాలలో నాట్లు వేస్తున్న రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారి రాధా పరిశీలించారు. టీఎస్సీ వాడే విధానాన్ని, పంటలు పండించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పంటలకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవి, ఆనంద్, రజిత, వినోద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏడీఏ అపర్ణ

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెలే క్యాంపు కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ జులై 6వ తేదీన పుట్టిన రోజు సందర్భంగా సతీమణి అర్చన ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఓ ప్రముఖ ఆసుపత్రి వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి నియోజకవర్గం నుంచి ప్రజలు రావాలని గత రెండు రోజుల క్రితం ప్రకటించారు. నేడు జరిగిన ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధిత కంటి వైద్యం పలు రకాలైన జబ్బులకు సంబంధించిన పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వచ్చిన రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. సీరియస్ కేసులున్న వాటికి జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అర్చన, బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగ్‌నాథ్ పటేల్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, సీనియర్ నాయకులు రమేష్‌రావ్ దేశాయి, మాజీ ఎంపిపి లక్ష్మణ్ పటేల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు వ్యాయామం తప్పనిసరి


ఫిజియోథెరఫీ చికిత్స నిర్వహిస్తున్న డాక్టర్ అరుణ్‌కుమార్

నవతెలంగాణ-నిజాంసాగర్

వికలాంగ విద్యార్థులకు క్రమం తప్పకుండా వ్యాయామం నిర్వహించాలని ఫిజియోథెరపీ డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యానభ్యాసిస్తున్న 8 మంది వికలాంగ విద్యార్థులకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఇంటి వద్దనే చిన్న చిన్న వ్యాయామ ఆసనాలను చేయించినట్లయితే వారి అవయవ లోపం క్రమేపి తగ్గుదల ఉంటుందని చెప్పారు. వారికి ఐరన్, క్యాల్షియం వాటి ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవ్‌సింగ్, ఐఈఆర్‌టి గైని చిన్న సాయిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌గౌడ్, అమర్‌సింగ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆచన్‌పల్లిలో ఆక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో శుక్రవారం ఆక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆచన్‌పల్లి వాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆక్యుప్రెషర్ మాగ్నటిక్ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ వైద్య శిబిరం ఉంటుందన్నారు. నామమాత్రపు ఫీజు రూ.200లు చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో బసవేశ్వరరావు, వినాయక్‌నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సెక్రెటరీ సుబ్బారెడ్డి, గణపతిరెడ్డి, సత్యం, లక్ష్మికాంత్ రెడ్డి, శ్రీనివాసరాజు, చక్రవర్తి, ఆర్మీ సాయిలు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోంగ్లి తహసీల్దార్ కార్యాలయంలో వసూళ్ల దందా

- చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఒక వ్యక్తి ఇసుక ట్రాక్టర్ల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆ ఉద్యోగి పని తీరుపై మద్నూర్ గ్రామానికి చెందిన కర్రేవార్ రాములు అనే వ్యక్తి తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు రాతపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆయన వివరాలు వెల్లడించారు. డోంగ్లి తహసిల్దార్ కార్యాలయంలో తండ్రి ఉద్యోగంపైన పనిచేసే ఒకరు ప్రతిరోజు మంజీరా నది నుంచి తరలివెళ్లే అక్రమ ఇసుక ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ వ్యవహారం తహసీల్దార్ ద్వారానే జరుగుతున్నట్లు ఫిర్యాదులో ఆరోపించారు. ఈ విషయమై నవతెలంగాణ శుక్రవారం డోంగ్లి తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు ఫోన్ ద్వారా వివరణ కోరగా.. డబ్బులు అడుగాలని తాము తెలపలేదని, ఆ వ్యక్తికి విధుల్లోకి రానివ్వనని తెలిపారు.

అందుబాటులో ఎరువులు

- సహకార సంఘం కార్యదర్శి బాబురావు

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ రైతుల కోసం రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సహకార సంఘం కార్యదర్శి బాబురావు తెలిపారు. 40 టన్నుల యూరియా, 20-20 (15 టన్నులు), అలాగే డిఎపి 10 టన్నులు అందుబాటులో ఉన్నట్టు వివరించారు.

నేడు అంతర్జాతీయ సహకార ఉత్సవాలు..

మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు అంతర్జాతీయ సహకార ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సహకార సంఘం కార్యదర్శి బాబురావు తెలిపారు. కార్యాలయ ఆవరణంలో జెండావిష్కరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

వాహనాలు తనిఖీ

నవతెలంగాణ-బాల్కొండ


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మండల కేంద్రంలోని వన్నెల్ బి ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం మోటార్ వెహికల్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. 10వాహనాలు సీజ్ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి, బాల్కొండ ఎస్సై యాసీర్ అరాఫత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసి కండక్టర్ ఆత్మహత్య

నవతెలంగాణ - మాక్లూర్



ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ఈరవత్రి శ్రీనివాస్ (36) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్‌లోని నాందేవ్‌వాడలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ వృత్తి రిత్యా ఆర్టీసి కండక్టర్ కావడంతో నిజామాబాద్‌లోని నాందేవ్ వాడలో రూమ్ తీసుకొని ఉద్యోగం నిర్వహిస్తున్నారని, కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఓ కూతురు ఉన్నారని, భార్య, అమ్మానాన్న ఉన్నారు. మృతుడు సూసైడ్ నోట్ వ్రాసి చనిపోయినట్లు తెలిపారు.

ప్రాణాంతకం.. రేబిస్ వ్యాధి

- పెంపుడు కుక్కలతో జాగ్రత్త
- నేడు ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా

పెంపుడు కుక్కలు, ఊర కుక్కలతో మనుషులు జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు కుక్కల కారణంగా కొందరు ప్రమాదాల బారిన పడ్డ సంఘటనలు నేడు నిత్య కృత్యం అయ్యాయి. ఉమ్మడి జిల్లాల్లో పెంపుడు కుక్కలను పెంచే వారి సంఖ్య అధికంగా ఉంది. ప్రఖ్యాత ఫ్రెంచ్ బయాలజిస్ట్ లూయిస్ పశ్చార్ 1885 జూలై 6న కుక్క కాటుకు టీకాను కనుగొన్నాడు. ఒక బాలుడికి కుక్క కాటు వేయగా అతనికి టీకా వేశారు. యాంటీ రేబిస్ టీకాగా ప్రాచుర్యం పొందిన ఈ టీకాను నేడు ప్రపంచవ్యాప్తంగా పెంపుడు కుక్కలు, ఊర కుక్కలకు వ్యాక్సినేషన్ చేయనున్నారు. నేడు ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా నవ తెలంగాణ అందిస్తున్న కథనం..

నవతెలంగాణ-ఆర్మూర్



జూనోటిక్ వ్యాధుల గురించి....

పశువు, పక్షుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు వ్యాపించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారు. ముఖ్యంగా ఊర కుక్కలు, పెంపుడు కుక్కల నుంచి రేబిస్ వ్యాధి పాడి పశువుల నుంచి బ్రూస్ ఎల్లో సీస్, అంత్రాక్ష కోళ్ల నుంచి వ్యాపించే బర్డ్ ఫ్లూ లాంటి ప్రమాదకరమైన జూనోటిక్ వ్యాధులు వస్తాయి. ఈ వ్యాధులపై అవగాహన కలిగి వాటిని అరికట్టడంలో అందరూ భాగస్వాములై ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పశువుల ఆరోగ్య పరిరక్షణకు పాటు పడాల్సిన అవసరం ఉంది.

రేబిస్ వ్యాధి(పిచ్చి కుక్క కాటు వ్యాధి) గురించి....

సూక్ష్మతి సూక్ష్మజీవి వైరస్ ద్వారా సంక్రమించే భయంకరమైన ప్రాణాంతకమైన వ్యాధి రేబిస్. ఈ వ్యాధి సోకిన కుక్కలు, మనుషులకు, పశువులకు, ఇతర కుక్కలకు కరవడం ద్వారా వాటి లాలాజలంలో ఉండే వైరస్ క్రీములు శరీరంలోకి ప్రవేశించి ఈ రేబిస్ వ్యాధిని వ్యాప్తి చేస్తాయి.

కుక్కలలో రేబిస్ లక్షణాలు...

నోటి నుంచి చొంగ కారుతూ.. నాలుక బయట పెట్టడం.. మతి లేకుండా, పిచ్చిపిచ్చిగా తిరగడం, యజమానిని గుర్తించకపోవడం, కనపడిన ప్రతి వస్తువును, పశువులను, ఇతర కుక్కలను, మనుషులను కరవడం జరుగుతుంది. అరుపుల్లో మార్పు గమనించవచ్చు. 10 రోజుల్లో కుక్కలు చనిపోతాయి. పడుకొని ఉండడం లేదా ఇల్లు వదిలి పారిపోవడం, పక్షపాతం వచ్చి మూడు రోజుల్లో చనిపోవడం కూడా లక్షణాల్లో ఉన్నాయి.

పశువులలో...

గేదెలు, ఆవులు, సొల్లు కార్చడం, గట్టిగా అరవడం జ్వరంతో బాధపడుతూ కనుగొడ్లు తిప్పడం, మేత మేయడం నీరు తాగలేక భయంతో చనిపోవడం జరుగుతుంది.

మనుషుల్లోనూ రేబిస్ వ్యాధి లక్షణాలు..

శరీర కండరాల్లో విపరీతమైన నొప్పి, నీళ్లను చూసి భయపడడం, ప్రవర్తనలో మార్పు, శ్వాస తీసుకోవడం కష్టమై 10 రోజుల్లో మనిషి చనిపోతాడు. పిచ్చికుక్క కాటు వల్ల వ్యాధికారక వైరస్ మనిషి శరీరంలోని నరాల్లో ప్రవేశిస్తుంది. కుక్కకాటుకు గురైన మనుషులకు పశువులకు తప్పనిసరిగా 0,3,7,14,28,90 రోజుల్లో రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు డాక్టర్ పర్యవేక్షణలో వేయించాలి.

రేబిస్ టీకాలు వేయించాలి..

ఇంట్లో పెంచుకునే పెంపుడు కుక్కలు, ఊర కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయాలి. కుక్క కాటు వేసినప్పుడు నాటు వైద్యుడిని సంప్రదించకుండా ప్రభుత్వ వైద్యశాలలో టీకాలు తప్పక తీసుకోవాలి.

సూచనలు..

పెంపుడు కుక్కలకు ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఊర కుక్కలకు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ వారి సహకారంతో రేబిస్ టీకాలు వేయించాలి. వ్యాధి సోకిందనే అనుమానం ఉన్న కుక్కలను దూరంగా ఉండేటట్లు చేయాలి. కుక్క కాటుకు ఏదైనా జంతువు, మనిషి గురైన పక్షంలో గాయాన్ని సబ్బు మంచినీటితో బాగా కడగాలి. ఆ కుక్క కాటు గాయాన్ని కట్టు కట్ట రాదు. వైద్యుని సలహాతో టీకాలు వేయించాలి. రేబిస్ వ్యాధితో చనిపోయిన జంతువులను తప్పకుండా కాల్చివేయాలి. సున్నపు గుంటలో పూడ్చి వేయరాదు. కుక్క సంచరించిన పరిసరాలను దాని పడకను ఆహార పాత్రలను క్రిమిసంహారక మందులతో తరచూ శుభ్రపరచాలి.



నేడు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు...

వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా ఏరియా వెటర్నరీ ఆసుపత్రిలో ఉచితంగా రేబీస్ టీకాలు వేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరు.

జియాయుద్దీన్, ఏరియా వెటర్నరీ వైద్యులు ఆర్మూర్.

నేటినుండి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాల కోసం టీజీఈఏ పీసెట్ మొదటి విడత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈనెల 06 నుండి 13 వరకు ఉంటుందని జిల్లా సమన్వయకర్త పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామ్ కుమార్, టెక్నికల్ అడ్మినిస్ట్రేటర్ భానుచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మొదటగా ఆన్ లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని, స్లాట్ బుక్ చివరి తేదీ ఈ నెల 12 వరకు ఉంటుందని పేర్కొన్నారు. ధ్రువీకరణ అయిపోయిన తర్వాత విద్యార్థులు ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్‌కు ఈనెల 8నుండి 15వరకు అవకఉంటుందని తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్‌రెడ్డి


పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని ముచ్కూర్, మెండోరా గ్రామాలకు చెందిన పలువురు బాధితులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ముచ్కూర్ గ్రామానికి చెందిన సాగర్ గౌడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న సునీల్ రెడ్డి పరామర్శించి పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయాలకు చికిత్స పొందుతున్న అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భూమేష్‌ను, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మెండోరా గ్రామానికి చెందిన బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

రోడ్లపై కేజీవీల్ ట్రాక్టర్లు తిప్పితే చర్యలు

- ఎంపీడీవో నాగ్‌నాథ్


మాట్లాడుతున్న ఎంపీడీవో నాగనాథ్

నవతెలంగాణ- నవీపేట్

రోడ్లపై కేజీ విల్ ట్రాక్టర్లు తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో నాగ్‌నాథ్ అన్నారు. మండలంలోని బినోల గ్రామంలో రైతులతో, ట్రాక్టర్ యజమానులతో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీవీల్ ట్రాక్టర్లు తిప్పడం వల్ల రోడ్లన్నీ చెడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు రోడ్లపై కేజీ వీళ్లకు పట్టీలు వేసుకొని తీసుకొని వెళ్లాలని లేనియెడల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యజమానులపైచర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై యాదగిరి గౌడ్, పి ఆర్ ఏఈ శ్రవణ్ కుమార్, ఆర్‌అండ్‌బి అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి ఎంపీని అభినందించిన కోటపాటి

నవతెలంగాణ-ఆర్మూర్


ఎంపీకి అభినందనలు తెలుపుతున్న కోటపాటి

తమిళనాడులోని కృష్ణగిరి నుండి ఇటీవల ఎంపీగా గెలిచిన తెలుగు మూలాలు కలిగిన గోపీ నాథ్‌ను దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య" అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు శుక్రవారం అభినందించారు. పార్ల మెంటులో తెలుగు భాషలో ప్రమాణ స్వీకారం చేసిన మొట్టమొదటి తమిళనాడు పార్లమెంటు మెంబర్ కావడం విశేషం. తమిళనాడు లోని కృష్ణగిరిలో పర్యటనలో ఎంపీనిఒక కార్యక్రమంలో కలిసి, తెలుగులో ప్రమాణస్వీకారం చేసి మాతృభాషపై మక్కువ చూపినందుకు అభినందించారు. గోపీనాథ్ పూర్వీకులు తెలుగు వారు. గోపీనాథ్ ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి పార్లమెంటులో తెలుగు భాషలో ప్రమాణం చేయడం తెలుగు వారందరికి గర్వకారణం. కాబట్టి వారిని సన్మానించి అభినందించారు.

విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు పంపిణీ


ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని రైతు వేదికలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. మాధరి అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాధవ రాజన్న మండలంలోని ఎస్సీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంధ్రయ్య డిసిసిబి డైరెక్టర్ భూమన్న మండల ఎస్సీ ఉపాధ్యాయ బృందం, అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ పట్టణంలోని అన్ని వార్డులలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ముందుగానే మురికి నీటి ప్రాంతాలను గుర్తించి తొలగించాలన్నారు. అనంతరం అట్టి ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ని వేయించాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కౌన్సిల్ ఆధ్వర్యంలో పలు అంశాలను ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గ రథాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో కమిషనర్ రామకృష్ణ, వైస్ చైర్మన్ గున్నాల బాలభగత్. కౌన్సిలర్ సతీష్ గౌడ్.బోదిరె నర్సయ్య.ధరావత్ లింగయ్య. మల్లెల రాజశ్రీ.మూతలత. షమీం బేగం. కో ఆప్షన్ సభ్యులు. అజ్మతుల్లా. పర్స నవీన్. వివిధ శాఖల అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- చౌట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు సుప్రియ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ అన్నారు.శుక్రవారం మండలంలోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా చౌట్ పల్లి గ్రామంలో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని డాక్టర్ సుప్రియ పర్యవేక్షించారు. బషీరాబాద్ గ్రామంలో జరిగిన ఫ్రైడే కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలైన వ్యాధులు దోమలు వృద్ధి చెందడం మూలంగా వ్యాపిస్తాయని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టు పక్కల మట్టి కుండలు, పెంకలు, టైర్లు, తదితర వాటిని ఉండకుండా చూసుకోవాలన్నారు. కూలర్ల నీటిని పూర్తిగా తొలగించి ఉంచుకోవాలని వారు తెలిపారు. ప్రతి శుక్రవారం నీరు నిల్వ ఉండే వస్తువులను, తొట్టిలను శుభ్రపరచుకోవాలని వారు సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, దానిని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నిల్వనీటిని పరిశీలిస్తున్న వైద్యురాలు సుప్రియ

కలెక్టరేట్ ముట్టడించిన బిజేవైఎం నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-మాక్లూర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ను ముట్టడించిన బిజేవైఎమ్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీని ప్రకటించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, అన్ని నియామకాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడించారు. వారిని పోలీసులు అకారణంగా అరెస్ట్ చేశారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, జిల్లా ఉపాధ్యకులు నాగ సురేష్, పిల్లి శ్రీకాంత్, మండల అధ్యకులు ప్రళయ్ తేజ్, సురేష్, ప్రిన్స్ సాయి, భగత్, కార్యకర్తలు శ్రవణ్ నాయక్, సిసింద్రీ, అక్షయ్, సాయి , శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మ్యాన్ పవర్ కంపెనీ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ఆధ్వర్యంలో విదేశీ ఉద్యోగ కల్పన చేస్తున్న హైదరాబాద్ లోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టాంకాం) కార్యాలయాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఇటీవల చేపట్టిన ఇజ్రాయిల్ ఉద్యోగాల భర్తీ గురించి 'టాంకాం' జనరల్ మేనేజర్ నాగ భారతిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఒక రోజు ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ (పిడిఓటి) పొందుతున్నవారిని ఎమ్మెల్యే కలుసుకున్నారు. గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లే యువత సురక్షితంగా, చట్టబద్ధంగా వలస వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం విహెచ్‌పిఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌ను శుక్రవారం ముట్టడించారు. ఈ ముట్టడిలో ఎంఆర్‌పిఎస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సరికెల పోశెట్టి మాదిగ ఎంఎస్‌పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, కనక ప్రమోద్ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు, విహెచ్‌పిఎస్ జాతీయ నాయకరాలు మనికోల్ల గంగాధర్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు మైలారం బాలు మాదిగ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి, లసీంగారి భూమయ్య మాదిగ ఎంఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి, రోడ ప్రవీణ్ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు భీరాపా, విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సలీమ్, ఎంఎస్‌పి పట్టణ కన్వీనర్ కదేశి నవీన్ ఎంఆర్ పి ఎస్ పట్టణం అధ్యక్షులు మహేష్, శీలం యాదగిరి, యమున పద్మ పాల్గొన్నారు.

సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యుషన్, రీకౌంటింగ్‌కు షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బిఎడ్ ఒకటవ, బిపిఎడ్ ఒకటవ, మూడవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యుషన్, రీకౌంటింగ్ కొరకు షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేశారు. యూనివర్సిటీ పరిధిలోని బిఎడ్ రెగ్యులర్ ఒకటవ సెమిస్టర్ ఏప్రిల్‌లో పరీక్షకు హాజరైన విద్యార్థులు రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ కోరుకున్నట్లయితే ఈనెల 11 లోపు ప్రతి పేపర్‌కు రీవాల్యుయేషన్ ఫీజు రూ.500, రీకౌంటింగ్‌కు రూ. 300 చెల్లించాలని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ పేర్కొన్నారు. రెగ్యులర్ బిపిఎడ్ ఒకటవ, మూడవ సెమిస్టర్ మార్చిలో జరిగిన పరీక్షలకు హాజరైన విద్యార్థులు రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ కోరుకున్నట్లయితే ఈనెల 28 లోపు ప్రతి పేపర్‌కు రీవాల్యుయేషన్ ఫీజు రూ.500, రీ కౌంటింగ్‌కు రూ.300 చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్మూర్ ప్రత్యేక అధికారిగా డిసిఓ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా డిసిఓ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో డిసిఓ శ్రీనివాస్‌ను మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల పరిషత్‌కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో సాయిరాం, ఎం పి ఓ శ్రీనివాస్ ఎంఈఓ రాజా గంగారం ఏపీఎం సురేష్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంట్ లక్ష్మీ, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యం, అంకితభావం, కష్టపడే తత్వం అలవర్చుకోవాలి

- విజయ్ హైస్కూల్లో ఘనంగా 27వ అంతర్గత క్రీడా ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ముబారక్ నగర్ విజయ్ హైస్కూల్లో 27వ అంతర్గత క్రీడా పోటీలో 2024-25వ సంవత్సరానికి శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట రెడ్డి హాజరై రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల నుండి క్రీడా జ్యోతిని అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత అందుకొని ముఖ్యఅతిథి ప్రజ్వలన చేయించారు. అకడమిక్ డైరెక్టర్ టి.వసంత క్రీడా పతాకాన్ని ఎగురవేశారు, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి ముఖ్య అతిథిగా హౌజ్ క్యాప్టెన్లను పరిచయం చేశారు. అనంతరం ఆయన మార్చ్ ఫాస్ట్ విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం ప్రిన్సిపాల్ విజేత ఈ శీడు క్రీడలు ప్రారంభమయ్యాయని ప్రకటించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యం, అంకితభావం, కష్టపడే తత్వం వంటి గొప్ప లక్షణాలు అలవరుచ్చుకోవాలని, కష్టాలను ఎదుర్కొనే శక్తి, నాయకత్వ లక్షణాలు ఆటల వల్ల వస్తాయని, ప్రతీ విద్యార్థి జీవితంలో ఆటలు భాగం కావాలని అన్నారు. 43 ఏళ్ళుగా నిర్విరామ కృషిలో విజయవంతంగా పాఠశాలను నడుపుతున్న మహిళా యాజమాన్యాన్ని ఆయన ఈసందర్భంగా అభినందించారు. ప్రారంభ వేడుకలో భాగంగా హ్యాండ్బాల్, పరుగుపందెం, ఖోఖో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఏసీపీ

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | జూలై 06, 2024 | www.navatelangana.com

8 నెలల జీతాలను చెల్లించాలి

- కుటుంబాలను ఆదుకోవాలి వినతి

నవతెలంగాణ-రెంజల్


నిరసన వ్యక్తం చేస్తున్న జీపీ కార్మికులు

గత ఎనిమిది నెలల నుంచి తాము వెట్టి చాకిరి చేసినా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మి కులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీలో డబ్బులు లేకపోవడం వల్లే తాము సకాలంలో జీతాలు చెల్లించడం లేదని గ్రామ కార్యదర్శి పేర్కొంటున్నారని వారన్నారు. నెల జీతం రాకపోతేనే ప్రభుత్వ ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నా.. ఈ రోజులలో తమకు గత ఎనిమిది నెలలుగా జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని వివరించారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు గంగాధర్, పోశెట్టి గంగామణి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని శుక్రవారం జైలుకు తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత సంవత్సరం సెప్టెంబర్ 30వ తారీఖున ఎల్లారెడ్డిలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో దొంగతనానికి ప్రయత్నించి పట్టుబడిన ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన గుజ్జరి నాగరాజు అనే వ్యక్తిని దర్యాప్తులో భాగంగా శుక్రవారం విచారించిన ఎల్లారెడ్డి మొదటి తరగతి మేజిస్ట్రేట్ హారిక దొంగతనానికి పాల్పడిన నాగరాజుకి 7 నెలల కారాగార శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. అతనికి శిక్ష ఖరారైన వెంటనే నిజామాబాద్ జిల్లా జైలుకు తరలించామన్నారు.

సమస్యలపై వెంటనే స్పందించాలి

- బాధితులకు సత్వర న్యాయం కల్పించాలి
- కామారెడ్డి ఎస్పీ సింధూశర్మ
- దేవునిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ సింధూశర్మ పోలీసులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దేవునిపల్లి పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.


మాట్లాడుతున్న ఎస్పీ సింధూ శర్మ

ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని తెలిపారు. బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్ కార్, బ్లూకోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, 100 డయల్ వస్తే తక్షణమే స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు. డ్యూటీ పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలున్నాయా అని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేశ్వరరావు, రూరల్ సిఐ రామన్, డిఎస్బి ఇన్‌స్పెక్టర్ జార్జ్, ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకరిపై హత్యాయత్నం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్తునూర్ గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి దొడ్లేపర్వతరావుపై హత్యాయత్నం చేశారు. వ్యవసాయ బావి వద్ద నిద్రిస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడి చంపేందుకు ప్రయత్నం చేశారు. శతవిధాల ప్రయత్నించి దాడి నుంచి తప్పించుకొని గ్రామంలోకి పరుగులు తీసి గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే ఆయనను కామారెడ్డిలోని ఆసుపత్రికి తరలించారు.

నేడు పెంపుడు జంతువులకు టీకాలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రాంతీయ వెటర్నరీ హాస్పిటల్లో పెంపుడు జంతువులకు టీకాలు వేస్తామని ఎల్లారెడ్డి మండల వెటర్నరీ ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు కుక్కలకు, పిల్లులకు, పశువులను పెంచుకుంటున్న ఎల్లారెడ్డి పట్టణంతోపాటు పరిసర గ్రామాలలో పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- ఏవో నరేష్

నవతెలంగాణ-గాంధారి

పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుర్గుల్, గాంధారి గ్రామ పరిధిలోని మొక్కజొన్న, సోయా చిక్కుడు పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నరేష్ మాట్లాడుతూ.. పంటల సస్యరక్షణపై, కలుపు నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. రైతులు కలుపు మందులు పిచికారీ చేసేటప్పుడు వేరే మందులతో కలిపి పిచికారీ చెయ్యకూడదని, అదే విధంగా ఒక పంటకు కలుపు మందు పిచికారీ చేసిన తర్వాత అదే పంపుతో కడగకుండా వేరే పంటకు పిచికారి చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కరుణేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో నిధుల గోల్‌మాల్‌పై విచారణ

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిధులు గోల్‌మాల్ అయ్యాయి. ఆదర్శ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు ఆ పాఠశాలలో అక్రమాలు జరిగాయంటూ సోమవారం ప్రజావాణిలో కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ పత్రంపై జిల్లా విద్యాధికారి సమగ్ర విచారణ చేపట్టాలని మండల విద్యాధికారికి ఆదేశాలు జారీచేశారు. దీంతో శుక్రవారం మండల విద్యాధికారి విచారణ కమిటీతో విచారణ చేయించారు. కాగా విచారణ అనంతరం వివరాలు చెప్పేందుకు ఎంఈఓ నిరాకరించారు. ఉన్నతాధికారులకు మాత్రమే నివేదిక అందిస్తామని ఎంఈఓ తెలిపారు. ఎంఈఓ అండదండలతోనే అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు భారీగా వ్యక్తమవుతున్నాయి. కంచె చేను మేసినట్టు విచారణాధికారిని ఎంఈఓనే పంపడంతో ఆ నివేదిక ఏ విధంగా ఉంటుందోనని స్థానికంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని బుక్‌స్టాల్‌లో పాఠశాలకు సంబంధించిన పుస్తకాలు కొనుగోలు చేసి వాటికి బిల్లు పెట్టి వాటిని తిరిగి ఇచ్చేసి సొమ్ము చేసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

అక్రమ పిడిఎస్ బియ్యం వేలంపాట


బియ్యం వేలంపాటలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు అక్రమ పిడిఎస్ బియ్యాన్ని వేలంపాట నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రావన్ కుమార్ తెలిపారు. వాసవీ రైస్‌మిల్‌లోనున్న 324.70 కేజీల బియ్యం 24.60 రూపాయలకు అన్వార్ హైమద్ అనే వ్యక్తి పాట పాడగా, 7,92,000 తగ్గించుకున్నారు. సదానంద రైస్‌మిల్లులో కేజీల బియ్యం 29.50 రూపాయలకు పాట పాడి ఎస్.బాబా అనే వ్యక్తి 93,500 రూపాయలకు వేలం దక్కించుకున్నట్టు తెలిపారు. ఈ వేలంపాటలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు నివేదికను అందజేసిన అనంతరం వాటిని వారికి అప్పగించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హాలియా బేగం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, అటెండర్ అబ్దుల్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటిసికి సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


మాజీ జెడ్పీటీసీని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగిరెడ్డిపేట్ మండల జడ్పిటిసి సభ్యుడు ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ మండల నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ.. జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి పదవిలో ఉన్నన్ని రోజులు ఆయా గ్రామాలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పదవి ఐదు సంవత్సరాలు ఉంటుంది.. కానీ మీ సేవలు నిరంతరం ప్రజలకు అందేలా ఎప్పుడు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పదవులు పొంది మండల ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ధర్మ వీర్, నాయకులు సంతోష్‌గౌడ్, దుర్గారెడ్డి, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి

- సిపిఐ ఆధ్వర్యంలో డీఈఓకు వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో డీఈఓకు రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ.. ఇప్పటికే గత ఐదు నెలల నుంచి బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గత ఐదు నెలల నుంచి అప్పులు చేసి అన్నం పెట్టిన డబ్బులు దుకాణదారులకు ఇవ్వాల్సి ఉన్నదని, దుకాణదారులు సరుకులు ఇవ్వకపోవడంతో తమ దగ్గర ఉన్న వస్తువుల్ని తాకట్టు పెట్టి వారికి డబ్బులు చెల్లించి సామాను తీసుకుంటున్నామన్నారు. వంట చేసేముందు కచ్చితంగా కోడిగుడ్లు పెట్టాలని, రాగిజావ పెట్టాలని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు.

కోడిగుడ్లు అంగన్వాడీ సెంటర్లకు సప్లై చేసేవిధంగా తమకు సైతం పూర్తిస్థాయిలో సప్లై చేయాలన్నారు. అదేవిధంగా నిత్యావసర వస్తువులన్నింటికీ కూడా సప్లై చేసి గ్యాస్‌తో సహా ఇస్తే తాము దేనికైనా సిద్ధంగా ఉంటామన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం గౌరవ వేతనం రూ.10,000 ఇవ్వాలని, అదేవిధంగా ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. లేని పక్షంలో రాబోయేకాలంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముస్తఫా, సాయిలు, బాలరాజు, దశరథ్, రియాజుద్దీన్, లక్ష్మి, అక్బరుద్దీన్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న నాయకులు

పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-గాంధారి



మండలంలోని కరక్‌వాడి గ్రామంలో చిట్టి ప్యాకల సాయిలు అనే వ్యక్తి ఇంట్లో 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేశామని గాంధారి ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. గాంధారి మండల కేంద్రానికి చెందిన ఒడుసుల సంతోష్, పత్తి నవీన్ పిడిఎస్ బియ్యాన్ని ప్రజల దగ్గర కిలోల చొప్పున సేకరించి, అవన్నీ ప్లాస్టిక్ సంచులలో నింపి కరక్‌వాడిలోని సాయిలు ఇంట్లో ఉంచాడు. గాంధారికి చెందిన కందుకూరి వెంకటేశంకు అమ్ముతున్నట్టు పక్కా సమాచారం మేరకు గాంధారి ఎస్.ఐ.ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు సాయిలు ఇంటిని సోదా చేసి ఆ 15 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకొని, వారిపై కేసు నమోదు చేసి బియ్యంను సివిల్ సప్లై అధికారులకు అప్పజెప్పామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



అలీనగర్ పాఠశాల యందు పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన శివకుమార్, సంజీవ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమని, చక్కగా పనిచేసి గుర్తింపు పొందిన ఉపాధ్యాయులను గొప్ప వారని కొనియాడారు పిఆర్‌టీయూ డివిజన్ ఇంచార్జ్ శంకర్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఇద్దరు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా పాఠశాలను హరితవనంగా చేశారని అన్నారు. ఇటువంటి ఉపాధ్యాయులు వెళ్లడం బాధాకరమని అన్నారు. వారు ఎక్కడ వెళ్లిన చక్కని గుర్తింపు తెచ్చు కొంటారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ చక్కగా పనిచేసే గుర్తింపు పొందిన ఉపాధ్యాయులవలె తాము కూడా విద్యాభివృద్ధిలో పాఠశాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఆర్‌పి విజయ్, పాఠశాల ఉపాధ్యాయురాలు సుజాత, గ్రామ మాజీ సర్పంచ్ నాయక్, యువజన అధ్యక్షులు వెంకటేష్, రాజీ ఎస్ఎంసి చైర్మన్ కాజా అలి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి

- మెడికల్ ఆఫీసర్ యేమిమా

నవతెలంగాణ-భిక్కనూర్

విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని మెడికల్ ఆఫీసర్ యేమిమా తెలిపారు. శుక్రవారం మండలంలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న మెడికల్ ఆఫీసర్

గృహాలను సందర్శించిన ఆశా వర్కర్లు..

మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఆశావర్కర్లు ప్రతి ఇంటిని సందర్శించారు. ఇంటి పరిసరాలలో నీటి తొట్టిలు, నీరు నిల్వ ఉన్న పాత్రలు, కుండీలు, టైర్లను పరిశీలించి నీటిని పారబోశారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాలలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వ్యాపించకుండా అంటీ లార్వెల్ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో మన్నె ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, ఏ విధమైన పొరపాటు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. 90శాతం ధరణి సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికుల సమావేశం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 12వ వార్డు సొసైటీ కార్యాలయం సమీపంలో గల భవన నిర్మాణ రంగ కార్మికుల భవన సముదాయ ప్రాంగణం వద్ద శనివారం భవన నిర్మాణ రంగ కార్మికుల మండల అధ్యక్షులు మర్ల సాయిబాబా అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులందరూ కలిసి ప్రతి నెల అమావాస్య రోజున సెలవు దినంగా పాటించాలని, ఈ తీర్మానానికి అందరూ కట్టుబడి ఉండి కార్మికుల ఐక్యతను చాటాలని నిర్ణయించుకున్నామని అన్నారు. అదేవిధంగా జులై 7న కార్మికుల హక్కుల కోసం అనునిత్యం పోరాడే నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, బిఎస్ఆర్ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కమలా ఐలన్న జన్మదినాన్ని ఎల్లారెడ్డి మండలంలోని గ్రామగ్రామాన కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల ఉపాధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి కాంతారావు, కోశాధికారి దుర్గాసింగ్, మాజీ అధ్యక్షులు శ్యామ్, లక్ష్మణ్, గణేష్, కరీం, రాజు, సిద్దు, చందు, గోపాల్, శీను, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో శుక్రవారం ప్రిన్సిపాల్ నాగేశ్వర్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు చట్టం సలహాదారు లింగమయ్య మాట్లాడుతూ.. 2005 సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిదని తెలిపారు. పౌరులు ఏ విషయాన్నయినా సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని, అధికారులు సమాచార హక్కు చట్టానికి జవాబుదారీతనంగా ఉండాలని అన్నారు. ఇది అవినీతి నిర్మూలనకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు విద్య హక్కు చట్టంపైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు మధుసూదన్, లింగంపేట్ మండల అధ్యక్షులు ప్రభాకర్, బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్టీఐ ప్రతినిధులు

విద్యార్థి సంఘం నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండలంలో ముందస్తుగా ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ ఏబీవీపీ ఎస్ఎఫ్ఎస్ అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ.. జేఏసీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వమే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంటే, ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను గుర్తించి ఉద్యోగ నోటిఫికేషన్, స్కాలర్షిప్‌లు, సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ముమ్మందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శివకృష్ణ, దత్తాత్రేయ, సమీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ఎస్ఐ విజయ్ కొండ

నవతెలంగాణ-రామారెడ్డి


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ విజయ్ కొండ వాహనదారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి స్టేజివద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని సూచించారు. 65 వాహనాలపై కేసు నమోదు చేసి, జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, సిబ్బంది సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

నిజాంషుగర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కార్మికులు హైదరాబాద్‌లోని నిజాంషుగర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్సూర్‌ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. లే ఆఫ్ పీరియడ్స్‌కు సంబంధించిన వేతనాలు ఇప్పించాలని, సంవత్సర కాలం నుంచి రిటైర్మెంట్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ లాంటివి ఎన్.డీ.ఎస్.ఎల్ యాజమాన్యం ఇవ్వడం లేదని తెలిపారు. కావున వాటిని తక్షణమే ఇప్పించాలని కోరారు. షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణలో భాగంగా రోల్‌లో ఉన్న కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఇతరత్రా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎం.డీ సానుకూలంగా స్పందించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ సభ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కార్మికులు ఉన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. సిపి ఆదేశాల మేరకు ప్రతి మండలంలో తనిఖీలను నిర్వహించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్టు బోధన్ డివిజన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సుమారుగా 200 వివిధ వాహనాలను తనిఖీలు చేసి వారికి జరిమానా కూడా విధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ నరేష్, ఎస్సై ఈ సాయన్న, రెంజల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.